క్లుప్తంగా

రిమ్స్ అన్నపూర్ణకు రూ. 10 వేల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న ఫాల్గుణరావు

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్ అన్నపూర్ణ నిత్య అన్నదాన పథకానికి హయతీనగరానికి చెందిన కిల్లాన ఫాల్గుణరావు, రాధాశైలజ దంపతులు పది వేల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని సంఘం అధ్యక్షులు గంగుల రమణబాబుకు అందించినట్లు జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు తెలిపారు. దాతలను రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు అభినందించారు.

ఆటో డ్రైవర్‌కు ఆర్థికసాయం



నాగరాజుకు సాయాన్ని అందజేస్తున్న స్వచ్ఛంద సమితి సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: సింగుపురం గ్రామానికి చెందిన కోట నాగరాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆతనికి చిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. 20 వేల రూపాయలను సేకరించారు. ఈ మొత్తాన్ని నాగరాజుకు సోమవారం అందించి ఆదర్శంగా నిలిచారు. సంస్థ సభ్యులు పి.అవినాష్, బి.చంద్రశేఖర్, పి.చరణ్, పి.వరప్రసాద్, బ్రహ్మం ఉన్నారు.

ఆకట్టుకున్న గాత్ర కచేరి



కళాకారుడు అభిలాష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాపూజీ కళామందిర్‌లో కచ్చపి కళాక్షేత్రం ఆధ్వర్యంలో నెలవారీ సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన గాత్ర కచేరి అందరినీ అలరించింది. చెన్నైకు చెందిన ఆకాశవాణి ఏ గ్రేడ్ కళాకారులు అభిలాష్ గిరిప్రసాద్ చక్కనైన పలు త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు కీర్తనలను వీనుల విందుగా ఆలపించారు. వీరికి వాయులీనంపై మావుడూరు సత్యనారాయణ శర్మ, మృదంగంపై కచ్చపి వ్యవస్థాపక కార్యదర్శి బంకుపల్లి దుర్గా శ్రీనివాసశర్మ, ఘటంపై మావుడూరు సూర్యప్రసాదరావులు చక్కని వాయిద్య సహకారాన్ని అందించారు. కళాకారులను ఎమ్మెల్యే గొండు శంకర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అరసవల్లి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, పైడి సింధూర, నిక్కు అప్పన్న, నటుకుల మోహన్, మండా శ్రీనివాస్, కచ్చపి గౌరవ అధ్యక్షులు పేడాడ వెంకట ప్రతాప్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడు



వక్తను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ఆరోగ్య, ఐశ్వర్య, జ్ఞాన ప్రదాత సూర్యభగవానుడని ప్రవచనకర్త పులఖండం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో మయూఖ మయూరంపై సాహిత్య గణపతి ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేదాలు, ఉపనిషత్తులలో సూర్యసూక్తుల ప్రత్యేకతలను వర్ణించబడ్డాయని అన్నారు. వక్తను మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో బి.కోమలరావు, వెంకటరమణ, పతంజలి శాస్త్రి, ఎం.మోహనరావు, డి ప్యాట్రిక్స్, నరసింహమూర్తి, మనోహర్ పాల్గొన్నారు.

కూలిన ఇల్లు



కూలిపోయిన పూరిల్లు

ఎచ్చెర్ల: లావేరు మండలం అదపాక గ్రామంలో బొంతల సత్యవతికి చెందిన పూరిల్లు కూలింది. శని, ఆదివారాల్లో కురిసిన వర్షానికి మట్టి గోడలు తడిసి ఇల్లు కూలిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరుతున్నారు.

అభినందనలు

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జీటీ చంద్రశేఖర్, అధ్యాపకుడు డాక్టర్ బి.ప్రసాదరావుకు కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ రిజిస్టర్ సంస్థ సీఎస్‌సీ ఎక్స్‌లెన్స్ ఇన్ రీసెర్చ్ కంట్రిబ్యూషన్ అవార్డును ప్రకటించింది. అధ్యాపకుల్లో నైపుణ్యాలు, ప్రజ్ఞ ఆధారంగా ఈ అవార్డులను ఎంపిక చేశారు. వీరికి సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, కళాశాల యాజమాన్య సభ్యులు అభినందించారు.

వరదగుప్పెట్లోనే..

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలను ముంచెత్తాయి. శని, ఆదివారాల్లో కురిసిన వానలతో ఇంకా పలు ప్రాంతాలు వరదగొప్పెట్లోనే ఉన్నాయి. సోమవారం వర్షం లేనప్పటికీ వరద మాత్రం తగ్గలేదు. శ్రీకాకుళం పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీ, ఇందిరానగస్ కాలనీ, బ్యాంకర్స్ కాలనీ, ఆదిత్యనగర్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీల్లోని ఖాళీ స్థలాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఇదిలా ఉండగా వివిధ శాఖల అధికారులు నీటమునిగిన ప్రాంతాలు, పొలాలను పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలో 59 హెక్టార్లలో పొంట పొలాలు నీటి మునిగినట్టు అధికారులు వెల్లడించారు. గార మండలం దీపావళి నుంచి బలరాంపురం గ్రామానికి వెళ్లే మార్గంలో సుంకరిపాలెం కాజ్‌వే ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.

– సాక్షి నెట్‌వర్క్



అరసవల్లి: రాజీవ్ నగర్ కాలనీలో ఓ ఇంట్లోకి వచ్చేసిన వరదనీరు



అరసవల్లి: రాజీవ్ నగర్ కాలనీ ప్రధాన రహదారిలో ఓ ఇంటి ముందుకు చేరిన వరద నీరు



శ్రీకాకుళం కల్చరల్: కలెక్టరేట్ కార్యాలయం రోడ్డు పెద్దమ్మతల్లి గుడివద్ద ఉన్న వాలీబాల్ కోర్టులో నిలిచిన నీరు



గార: సుంకరిపాలేం కాజ్‌వే వద్ద రాకపోకలు నిలిపేసిన దృశ్యం



జి.సిగడాం: పెనసాం-గంగన్నదొరపాలెం రహదారిలో పడిన గండ్లను పరిశీలిస్తున్న అధికారులు



జి.సిగడాం: మండల కేంద్రంలో కూలిన గృహాలపై వివరాలు సేకరిస్తున్న అధికారులు



జి.సిగడాం: నిద్దాం-పాలఖండ్యాం ప్రధాన రోడ్డులో వంతెనను పరిశీలిస్తున్న అధికారులు



జిసిగడాం: గెద్దకంచరాంలో పెద్ద గెద్ద చెరువు నీరు ఊరిలోకి రావడంతో ప్రజలను అప్రమత్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శి కిమిడి హైమావతి



ఎచ్చెర్ల క్యాంపస్: తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ చిట్టిరాజు



ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు పంచాయతీలో పల్లపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి చిట్టిరాజు



ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో ప్రజలు నుంచి సమస్యలు వింటున్న ఎంపీడీఓ రమాదేవి



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో వైద్య శిబిరం పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమాదేవి



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరం గ్రామం మధ్యలో చెట్లు తొలగింపు



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో నాగావళి నదీ ప్రవాహం పరిస్థితిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమాదేవి



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో మునియాం చెరువుకు పడిన గండి



ఎచ్చెర్ల: లావేరు మండలం తామడ సమీపంలో ప్రవహిస్తున్న వరద నీరు

పరామర్శ..



రణస్థలం: కొండములగాంలో రెడ్డి మోహన్‌ను పరామర్శిస్తున్న కిరణ్‌కుమార్, నాయకులు



జి.సిగడాం: లక్ష్మణరెడ్డిని పరామర్శిస్తున్న సాయికుమార్, నాయకులు

రణస్థలం: మండలంలోని కొండములగాం వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం పరామర్శించి త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల అచ్చుతాపురం ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో అర్జునవలసకు చెందిన మహంతి నారాయణరావు మృతిచెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గిడిజాల పేటలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త పప్పల త్రినాథరావు సోదరుడు సత్యం ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో రెడ్డి వాసు, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి సత్యనారాయణ, దన్నాన సీతారాం, మీసాల రామునాయుడు, వైస్ సర్పంచ్ రామిశెట్టి మహేష్, కార్యకర్తలు ఉన్నారు.

నాయిని కుటుంబానికి..

జి.సిగడాం: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నాయిని లక్ష్మణరెడ్డి తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ సోమవారం గ్రామానికి వెళ్లి లక్ష్మణరెడ్డిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, మాజీ సర్పంచ్‌లు నాయిని సింహాచలం, వెలిది సాయిరాం, మహదాస్యం నారాయణరావు, ఎంపీటీసీ కీర్తి సత్యంనాయుడు, పిన్నింటి రామినాయుడు, మజ్జి రమణ, సువ్వాడ చండీప్రసాద్, దుర్గాశి సూర్యారావు ఉన్నారు.

వరదనీరు మళ్లింపు



చెక్కలను ఎత్తుతున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు నైరా గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులు నీటితో నిండిపోయాయి. ఆయా ప్రాంతాల్లో నిండిపోయిన నీటిని పంట పొలాల్లోకి వెళ్లకుండా కనీస చర్యలు చేపట్టాల్సిన ఇరిగేషన్ అధికారులు ఆ దిశగా ప్రయత్నం చేయలేదు. దీంతో నైరా పరిసర ప్రాంతాల్లో 270 ఎకరాల్లో సాగు చేస్తున్న వరిపొలాలు నీట మునిగే ప్రమాదం తలెత్తింది. దీంతో స్థానిక సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. నిల్వ ఉండిపోయిన నీటిని వంశధార నదిలోకి సోమవారం విడిచిపెట్టారు. అందులో భాగంగా వర్షం నీటితోపాటు వంశధార కుడికాలువ ద్వారా వస్తున్న నీటిని మళ్లించేందుకు చర్యలు తీసుకున్నారు. నైరా గ్రామం వద్ద గల సర్‌ప్లెస్ కళింగులను (చెక్కలు) పైకిలేపడంతో వరదనీరు వంశధార నదిలోకి వెళ్లిపోయింది. దీంతో బైరి, గార మండలంలోని బూరవల్లి, అంబల్లవలస తదితర ప్రాంతాల్లోని వరి పొలాలకు వరద ముంపు తప్పింది.

టెన్త్ టాపర్‌కు ప్రోత్సాహకం



జోత్స్నకు సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని పీఎస్ఎన్ ఎంహెచ్ స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సరంలో టెన్త్ టాపర్‌గా నిలిచిన సింగూరు జోత్స్నకు గొర్తి ఈశ్వర ట్రస్ట్ ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించి బాసటగా నిలిచింది. టెన్త్‌లో 567 మార్కులు సాధించిన విద్యార్థినికి ట్రస్టు వ్యవస్థాపకులు ఉషాబాల, పవన్‌కుమార్ దంపతులు రూ.10 వేల ప్రోత్సాహాన్ని సోమవారం అందించారు. ఈ మొత్తాన్ని ఎమ్మెల్సీ పాలకపాటి రఘువర్మ, విశ్రాంత డీఈవో బి.మల్లేశ్వరరావు చేతులమీదుగా అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం బి.భాస్కరరావు, శంకరరావు, అప్పలనాయుడు, వెంకటరమణ, రాజేష్, సుప్రియ ఉన్నారు.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ న్యాయనిర్ణేతగా జయ ప్రకాష్



స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రోగ్రాంలో ఎడమ నుంచి మొదటి వ్యక్తి (బ్లాక్ కోట్)

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిష్టాత్మక స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2024కు న్యాయ నిర్ణేతగా వ్యవహరించే అరుదైన అవకాశాన్ని జిల్లాకు చెందిన బగాది జయ ప్రకాష్ లక్ష్మీరతన్ దక్కించుకున్నాడు. పంజాబ్, హరియాణా ఉమ్మడి రాజధాని చండీఘర్‌లోని చండీఘర్ యూనివర్సిటీలో ఈ నెల 7, 8 తేదీల్లో టెక్నోన్ 3.0 ఇంటర్నల్ హ్యాకథాన్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2024 కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా జిల్లాకు చెందిన బగాది జయప్రకాష్ లక్ష్మీరతన్ వ్యవహరించి మెప్పించడంతోపాటు ప్రశంసలు అందుకున్నాడు. దేశంలో బెస్ట్ ఎంట్రప్రెన్యూర్స్, ఐటీ, సైబర్ సెక్యూరిటీలో ప్రతిభ కనబరిచిన నలుగురిని ఎంపికచేశారు. ఈ నలుగురిలో ఒకరిగా ఎంపికై న జయప్రకాష్‌ను న్యాయనిర్ణేతగా నియమించారు. శ్రీకాకుళం నగరం చిన్నబజార్‌లో నివాసం ఉంటున్న బగాది నారాయణరావు, భానుమతిల కుమారుడు జయప్రకాష్. తండ్రి సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తుండగా, తల్లి గృహిణి. టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్‌లో బీటెక్ ఐటీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన జయప్రకాష్ ప్రస్తుతం లియో గ్లోబల్ ఓవర్సీస్ (లండన్) డిజిటల్ మార్కెటింగ్ చీఫ్ అడ్వైజర్ ఉద్యోగం చేస్తున్నాడు.

రూ. 2.25 లక్షలు పలికిన మహాలడ్డూ



రూ.2.25 లక్షలు పలికిన మహాలడ్డూ

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక మొండేటివీధిలోని లక్ష్మీగణపతి దేవాలయంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి మహాలడ్డూను వేలం వేశారు. దీన్ని ఔత్సాహికులు రూ. 2.25 లక్షలకు దక్కించుకున్నారు. బహిరంగ వేలంలో స్వామివారి పగడాల, ముత్యాలహారాలను కూడా వేలం వేశారు. పగడాల హారాన్ని రూ.40 వేలకు నారాయణశెట్టి కిరణ్‌కుమార్, ముత్యాలహారాన్ని రూ. 36 వేలకు పి.గణేష్, ఎస్.సుధీర్, కె.రవి దక్కించుకున్నారు. లడ్డూను నగరానికి చెందిన శాసనపురి శ్రీనివాసరావు, బలభద్రుని కుమార్, కోరాడ గోవింద్, శిల్లా ఉపేంద్ర, కర్రా భాస్కరరావు, కర్రా మహేశ్వరరావు, శిల్లా చందు, మండవల్లి రవి, జామి నవీన్, కర్రా మధుసూదనరావు, కోరాడ శంకర్, అందవరపు నగేష్, కర్రా రవికుమార్, గుడ్ల కిశోర్, బాలాజీ చౌదరి, అందవరపు మణికంఠ, అందవరపు సంతోష్, గుడ్ల అనిలక్‌కుమార్‌లు పాడుకున్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కర్రా భాస్కరరావు, గిడుతూరి వేంకటేశ్వరరావు, కమిటీ ప్రతినిధులు, చిన్న భాస్కర్, సుధీర్ వర్మ, శ్రీను, రాజు, జ్యోతి ప్రసాద్, కొండబాబు, ఆనంద్, నాగరాజు, మనోహర్, అప్పారావు, షన్ముఖ, అందవరపు రఘు పాల్గొన్నారు.

నేల కూలిన భారీ వృక్షం



పడిపోయిన భారీ వృక్షం

శ్రీకాకుళం అర్బన్: భారీ వర్షాల కారణంగా సోమవారం వేకువజామున శ్రీకాకుళం నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీలో ఉన్న పార్క్‌లో భారీ వృక్షం నేల కూలింది. దీంతో షటిల్ కోర్ట్, లైటింగ్ పోల్స్, సిమెంట్ బెంచీలు ధ్వంసం అయ్యాయి. వర్షాలతో పార్క్‌లోని వాకింగ్ ట్రాక్ పూర్తిగా పాడయ్యింది. కాంపౌండ్ వాల్ కూడా దెబ్బతింది. పార్క్‌ను వెంటనే బాగుచేయించాలని మున్సిపల్ యంత్రాంగాన్ని ప్రజలు కోరుతున్నారు.

పూజలందుకుంటున్న గణనాథుడు



అరసవల్లి: రెల్లివీధిలో నెలవంక ఊయలలో వినాయకుడు



శ్రీకాకుళం కల్చరల్: పద్మావతినగర్ కాలనీలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

గణపతి నవరాత్రి ఉత్సవాలు సందడిగా కొనసాగుతున్నాయి. మూడో రోజైన సోమవారం భక్తులు పార్వతీ పుత్రునికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కొన్నిచోట్ల త్రిరాత్రులు ముగియడంతో నిమజ్జనాలకు వినాయక విగ్రహాలు తరలివెళ్లాయి. నాగావళి నదిలో బొజ్జగణపతిని నిమజ్జనం చేశారు. అన్నదానాన్ని వితరణ చేశారు.

విజయవాడకు వరద ప్రభుత్వ వైఫల్యమే

- ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- చేసింది గోరంత.. ప్రచారం కొండంత



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ, వరదలు వచ్చే సమయంలోనూ వాతావరణ శాఖ, నీటిపారుదల విభాగం ఇచ్చే ముందస్తు హెచ్చరికలను విజయవాడ ప్రజలకు చేరవేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆరోపించారు. మండల కేంద్రంలోని ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎంతో అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం, వారికి కావాల్సిన కనీస వసతులు, ఆహారం, నీరు అందించడం తక్షణమే చేపట్టవచ్చన్నారు. ఇటువంటి చర్యల్లో కూడా చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. విజయవాడకు భారీ వరదలు వస్తాయని ముందే తెలిసినప్పటికీ ప్రజలను అప్రమత్తం చేయలేదని, సహాయక చర్యలు కూడా చేపట్టలేదని విమర్శించారు. చంద్రబాబు ఇల్లు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ యాక్టివ్ పవర్ ప్లాంట్ మునిగిపోకుండా కాపాడేందుకే బుడమేరు నుంచి నీటిని వెలగలేరు రెగ్యులేటర్ ద్వారా విజయవాడ నగరంపైకి వదిలేశారని ఆరోపించారు. వారి స్వలాభానికి అమాయకులైన 50 మంది ప్రాణాలు పోయాయన్నారు. ఎత్తైన ప్రదేశాలకు చేరుకుని ప్రాణాలు రక్షించుకున్న కుటుంబాలకు కనీసం నీరు, ఆహారం, పిల్లలకు పాలు అందించలేదన్నారు. కనీసం బోట్లు, పడవలు ద్వారా చేరవేసే ప్రయత్నం కూడా జరగలేదన్నారు. కేవలం వరదనీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాత్రమే అరకొరగా అందజేశారన్నారు. ఎనిమిది రోజులపాటు లక్షల మంది ప్రజలు నరక యాతన అనుభవించారని, రాష్ట్ర రాజధానిగా చెప్పుకునే అమరాతికి అతి సమీపంలోని విజయవాడలోనే ఈ పరిస్థితి నెలకొందంటే వరద తీవ్రత అందరికీ అర్థం అవుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు మహంతి సురేష్, లక్ష్మునాయుడు, మంత్రి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయాణికులతో కాంప్లెక్స్ కిటకిట



నాన్‌స్టాప్ కౌంటర్ వద్ద టికెట్ల కోసం వేచిఉన్న ప్రయాణికులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ సోమవారం ప్రయాణికులతో కిటకిటలాడుతూ కనిపించింది. వినాయక చవితి, ఆదివారం సెలవులు కావడంతోపాటు రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో సోమవారం కూడా పాఠశాలలు, కళాశాలలకు సెలవుదినం ప్రకటించారు. మూడు రోజులు సెలువులు కావడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో పండుగను సంతోషంగా గడిపారు. సెలవులు ముగియడంతో గమ్యస్థానాలకు వెళ్లేందుకు వచ్చిన వారితో కాంప్లెక్స్‌కు చేరుకోవడంతో రద్దీగా మారింది.

కుందువానిపేటలో మందులు పంపిణీ



మందులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: మండలని కుందువానిపేటలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్నవారిని అండగా ఉంటామన్నారు. వర్షాలు నేపథ్యంలో గ్రామంలో మందులు అందజేశామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ సూచనల మేరకు గ్రామంలో సేవా కార్యక్రామలు చేపట్టామన్నారు. క్లబ్ సభ్యులు టిక్కం రాంగోపాల్, గుత్తు చిన్నారావు, ఉర్లం శివతేజ, పాడుగు చరణ్ పాల్గొన్నారు.